
సిద్దిపేట పట్టణంలోని ఆంబిటస్ పాఠశాలలో ఓటు వేసేందుకు సింబల్ చూపిస్తున్న మంత్రి హరీశ్‌రావు, కుటుంబ సభ్యులు


దుబ్బాక మండలం పోతారంలో ఓటేసిన బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి , కుటుంబ సభ్యులు


హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తన ఓటరు కార్డును అధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


దుద్దెడలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్


సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో ఓటర్లకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు


ఓటేసిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

# పల్లెకు వచ్చి.. ఓటేసి..

- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- చింతమడకలో సీఎం కేసీఆర్ దంపతులు, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు దంపతులు
- దుబ్బాకలో ఓటు వేసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

సిద్దిపేట, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఎం కేసీఆర్ దంపతులు తమ ఓటు హక్కును సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ఉపయోగించుకున్నారు. మంత్రి హరీశ్‌రావు దంపతులు పట్టణంలోని అంబిటాస్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకోగా, టీఎస్ ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు అంబేద్కర్ నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ఓటు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు దంపతులు అంబిటాస్ స్కూల్‌లో ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ న్యూజనరేషన్ కాలేజీలో ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో, కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ సెంట్ జాన్స్ హైస్కూల్‌లో ఓటు వేశారు.


గజ్వేల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి


సిద్దిపేట పట్టణంలో న్యూజనరేషన్ కాలేజీలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్



చిన్నకోడూరు : చంద్లాపూర్‌లో ఓటు వేసిన జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ దంపతులు


దుద్దెడలో సీపీ శ్వేత


మిరుదొడ్డి : భూంపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య


గజ్వేల్ : బూరుగుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులు


చేర్యాలలోని బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి